

# మినీకథావీధి

## ఇదేరకం ఆకలి



టి. వాణిరంగారావు

## ఆకలి-
### ఆకలి_

అమ్మా- ఆకలి.

వచ్చీరాని మాటలతో చుట్టూ చేరారు పిల్లలు. "ఏంటి సెయ్యమంటారు ! సత్తన్నాను. నాకూ ఆకలేత్తంది. ఏణ్ణించి తెత్తాను ?" ముష్టిది. దాని ఒళ్ళంతా మకిలి పట్టింది కొన్ని పుష్కరాల నాడు తోమిన ఇత్తడి చెంబులా. చుట్టూ నలుగురు పిల్లలు- తుప్పు పట్టిన మరమేకుల్లా.

అందరికీ ఆకలి- ఆకలి.

వాళ్ళ సమస్య మిగులు భూముల పంపకం కాదు.

బ్యాంకు ఋణాల బిల్లూ కాదు.

కనీసం వరద బాధితుల పునరావాసమూ కాదు.

ఆకలి- వెరీ సింపుల్- ఆకలి.

గడ్డో గాదమో

మన్నో మశానమో

మేసేస్తే నో ప్రాబ్లెమ్.

ఆర్. టి. సి. బస్టాండులో అడుక్కుంటుంది. దాతల్లో కూడా వీరదాతలు, గజదాతలు, యమదాతలు. వరుసగా 10-5-2-1 పైసల్లెక్కన - ఒహరంటే ఒహారికి లోకువ. చిన్నచూపు.

మిఠాయికొట్టునీ, రొట్టెల బుట్టనీ చూసినప్పుడు తన పిల్లల కళ్ళలో కనిపించే ఆశ, ఆబ. ఆ ముష్టిదానికి అందరి కళ్ళల్లోనూ కనిపించేదే అది.

అరటిపండు తినేవాడికి ఆపిల్‌మీద.

నూనె మిఠాయి తినేవాడికి నేతిమిఠాయి మీద.

స్కూటరువాడికి కారుమీద.

బ్రాందీతాగేవాడికి యింపోర్టెడ్ సరుకు మీద.

ముష్టిదానికిమాత్రం తిండిమీద. కేవలం ఆకలి తీర్చేది ఏదైతే దానిమీద.

ఆశ. ఆబ. ఆశ.

అడుక్కోగా అడుక్కోగా ఒక రూపాయిమీద ముప్ఫైపైసలు వచ్చాయి. పిల్లలు నలుగుర్లోనూ ముగ్గురే రోడ్డెక్కారు. ముగ్గురికీ కలిపి నలభై పైసలు వచ్చాయి. మొత్తంరూపాయి డెభై పైసలు.

పణ్ణం పండుకుంటే.

"రూపాయికి బియ్యం అరకిలో. పుల్లలు ఏరుకోవచ్చు. పొయ్యికి మూడురాళ్ళు దొరుకుతాయి. సట్టి ముప్ఫై పైసలు. ఇంకో ముప్పైపైసలకి కోమటికొట్లోకారం. ఉప్పు తెచ్చుకుంటే కూత్తికారం ఏసుకుని. కూత్తినీలుబోసుకుని కూడు దినొచ్చు. ఈ పూట కెళ్ళ మారుద్ది. లేకపోతే సిన్నరొట్టి ముక్కలు మడిసికోటి కొనుక్కుదిని నీలు దాగొచ్చు" అంది ముష్టిది.

"అమ్మా అణ్ణం ఒండుకుందామే. అణ్ణమే ఒండుకుందాం-" పిల్లలంతా ఏకకంఠంతో.

వాళ్ళ కళ్ళముందు వేడివేడిగా పొగలు చిమ్ముతూ మట్టి మూకుళ్ళలో. రైలుగేటు దగ్గర చెత్తకుండీ నీడన వున్న మరో ముష్టి కుటుంబం తింటున్న అన్నం. దాంట్లో ఆ చెత్తకుండీలోంచి ఏరుకున్న ఎంగిలాకుల్లో కూరలూ. పచ్చళ్ళూ- పిల్లలకు నోళ్ళూరిపోతున్నాయి. సంబారాలతో.

చెత్తకుండీ ప్రక్కన మూడు రాళ్లు.

బియ్యం ఏరుకుందామనుకుంటే చీకటి పడింది. పొయ్యిమీద కడిగి పెట్టింది. అన్నం వుడుకుతుంటే చుట్టూ పిల్లలు ఆశగా ఆబగా ఆకలితో.

"ఈళ్ళయ్యలు ఏంటి సేత్తన్నారో"

దానికి పాతివ్రత్యం అనే ఓ గుణం వుంటుంది అని తెలీదు. ఆ పిల్లలు మాత్ర స్వామికమే తమ చుట్టూ వున్నవారు.

ఆకలి తీరింది.

అప్పుడు గుర్తొచ్చింది.

పొద్దుటేల బస్సులో ఓ అమ్మ.

"తల్లలైనా దువ్వుకోరు. అసలు శుభ్రమే తెలీదు. మా మహిళామండలి వాళ్ళం వారానికోసారి ఈ వెనకబడ్డ జాతుల కాలనీలకువెళ్ళి శుభ్రం నేర్పుతూ ఉంటాం." అని చెప్తోంది.

"చద్దన్నం తిన్నమ్మ-" అనుకుంది ముష్టిది.

"తలలు గీరతాను రండే" అంటే— నకనకలాడే పొట్టలో నాలుగు మెతుకులు పడేటప్పటికి గుర్రుపెట్టి నిద్రపోయారు.

"దొంగలం....లు. ఈళ్ళకోసంకదా ! ఇదంతా !" ముద్దులాటకీ ముష్టియుద్ధానికీ. అదే భాష వాళ్ళది మరి.

ముష్టిదానికి నిద్రపట్టలేదు.

ఆకలి.

"కూటిగ్గతిలేదుగానీపిల్లల్ని కంటారు."

"కష్టపడి పనిచెయ్యరుగానీ మొగుళ్ల కావాలి."

"గవర్నమెంటు ఇంత గగ్గోలు పెడుతూంటే ఈ ముష్టాళ్ల మాత్రం పందులే నండీ."

"ఫామిలీ ప్లానింగ్ వీళ్ళదాకా రావాలండీ కోయించిపారెయ్యాలి."

ఏం కోయిస్తారో- ఏవిటో ముష్టిదానికి తెలీదు.

అయితే మొత్తానికి తనని గురించీ- తన పిల్లల గురించీ ఊరంతా అసయ్యించుకుంటున్నారని తెలుసు దానికి. కళ్ళలో నీళ్లు.


**నెరసిన జుట్టు**

రంగులపల్ల కాదు. మా 'కేశరంజని' ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ నెరసిన జుట్టుకు మామూలు నల్లరంగు నిస్తుంది. పైగా అది మెదడుకు, కళ్ళకు మంచి టానిక్కు. ధర రు. 12/— పంతృప్తి, శాశ్వత ఫలితానికి 3 ఫియల్స్ రు. 27/—.

SHYAM AYURVED BHAVAN
P.O. KATRI SARAI (GAYA)

బ్రిడ్జి కింద పడుకున్న ఆ తల్లీపిల్లల మీద చీకటే పడుతోంది.

వెన్నెల అసలు లేదు.

కనీసం వీధి దీపం లేదు.

వెల్లకిలా పడుకునివున్న ఆ భారతనారి కంటి నీరు జారి భూమిమీద మట్టిలో ఇంకి పోతున్నాయి.

ఏదో స్పర్శ. ఏదో ఊపిరి రెచ్చ కొడ్తోంది. ఇదే ఈ స్పర్శే నలుగురి లోనూ నవ్వులపాలు చేస్తోంది. మనసు మొరాయిస్తోంది. ససేమిరా ఆ స్పర్శను తిప్పి కొట్టమంటూంది.

ఒళ్ళు - ఒళ్ళు సహకరిస్తోంది.

ముష్టిదాని కళ్ళు అరమూతలు పడ్డాయి.

★



డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్
పట్టులా మృదువైన, నల్లటి, పొడుగుపాటి శిరోజాల
సంప్రదాయిక శోభ

దట్టంగా, పొడుగ్గా, నల్లగా నిగనిగలాడే జుట్టు స్త్రీకి అందాన్ని యినుమడిస్తుంది అన్న సామెతను డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ రుజువుపరుస్తోంది. డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ రాసుకున్నప్పుడు అది మీ జుట్టు కుదుళ్లలో ఇంకి, మీ జుట్టుకు శక్తినిస్తుంది. ఈ నూనె బాగా మర్దన చేసినట్టయితే ఉపశమనంగా వుంటి. మెదడుకు చల్లదనం కలిగిస్తుంది జుట్టు నిగనిగలాడుతు ఎంతో అందంగా వుంటుంది. రోజంతా సువాసనతో, రగిపోకుండా వుంటుంది.

దీని కారణంగానే, తమ శిరోజాల సౌందర్యం పట్ల శ్రద్ధవహించే మహిళలు డాబర్ ఆమ్లా హెయిర్ ఆయిల్ నే ఎక్కువగా కోరుకోటంలో ఆశ్చర్యం లేదు.




చక్కటి సువాసన

డాబర్ — ఇంచుమించు నూరేండ్లుగా మీ ఆరోగ్యం, అందాల పట్ల శ్రద్ధవహిస్తున్న సంస్థ.